సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన డీఎన్నార్



ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం మచిలీపట్నం విచ్చేశారు. ఈ సందర్భంగా కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.
– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి

మండవల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే డీఎన్నార్ చిన్న కోడలు దూలం స్వాతి సోమవారం మండలంలోని కానుకొల్లులో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌కు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. కానుకొల్లు, అల్లినగరం సర్పంచ్‌లు నాగదాసి థామస్, జంపన వీరబాబు, ఎంపీటీసీ సభ్యురాలు పుట్టి మీనాకుమారి, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు పుట్టి సత్యనారాయణ, అడవి శ్రీనివాసరావు, పరింకాయల వెంకటేశ్వరరావు, శొంఠి ముసలయ్య, శొంఠి కుమారస్వామి, మెండా సురేష్ పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ కోరారు. మండలంలోని వడాలి ఎస్టీ కాలనీలో సోమవారం సర్పంచ్ మరీదు దుర్గాశ్రీ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఈడే వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికులైన వైఎస్సార్ సీపీ అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపిస్తేనే నియోజకవర్గ ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. టీడీపీ తరపున ఎంపీ అభ్యర్థిగా స్థానికేతురుడైన పుట్టా మహేష్‌యాదవ్, అసెంబ్లీకి బీజేపీ అభ్యర్థిగా ప్రజలకు ఏమాత్రం అందుబాటులో ఉండని కామినేని శ్రీనివాస్ పోటీ చేస్తున్నారని తెలిపారు. నవరత్నాల పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతీ పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారని పేర్కొన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా కొనసాగితేనే సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతాయని తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులైన సునీల్‌కుమార్ యాదవ్, డీఎన్నార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మరీదు హనుమంతు, రాధ, ఉడతా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కానుకొల్లులో ప్రచారం చేస్తున్న దూలం స్వాతి



వడాలిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



భైరవపట్నంలో ప్రచారం చేస్తున్న దూలం వీరకుమారి తదితరులు

భైరవపట్నంలో ..

మండవల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి దూలం వీరకుమారి, మనవడు ఈశ్వర్, పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం మండలంలోని భైరవపట్నంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



కోరుకొల్లులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కోరుకొల్లులో ఇంటింటి ప్రచారం..

కలిదిండి: సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రతి పక్షాలను తరిమి కొడదామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పెద్ద కోడలు శ్రీఅనుపమ అన్నారు. కోరుకొల్లు సచివాలయ పరిధిలో వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి సోమవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీఅనుపమ మాట్లాడుతూ టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మి ఆ పార్టీకి ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్టేనని అన్నారు. ఎన్నికల సమయంలో హామీలివ్వడం, గెలిచిన తర్వాత విస్మరించడం టీడీపీ హయాంలో చూశామన్నారు. ప్రస్తుతం అమలయ్యే సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు. కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా దూలం నాగేశ్వరరావు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ కృషి



కైకలూరులో ప్రచారం చేస్తున్న ముస్లిం యువత, నాయకులు

కైకలూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని ముస్లిం నాయకులు పేర్కొన్నారు. స్థానిక పెద్ద మసీదు సెంటర్‌లో వారు ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలను అందించారన్నారు. ఈద్‌గాను స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అభివృద్ధి చేశారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ రఫీ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వార్డు సభ్యుడు గాలిబ్‌బాబు, ముస్లిం నాయకులు కలిదిండి రెహ్మాన్, అబ్దుల్ అలీమ్, అబ్దుల్ కమల్ నాజల్, ఎస్‌డీ బాషా, ఆసనీ ఖాన్, మహమ్మద్ కరీముల్లా, అమీర్, జుబీర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా సాహూ మహరాజ్ వర్ధంతి

మండవల్లి: స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద సాహూ మహరాజ్ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ అసోసియేషన్ మండవల్లి అధ్యక్షుడు కొరపాటి శాంతరాజు, స్థానిక అంబేడ్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్‌ఎస్ భాస్కరరావు, కార్యదర్శి కే రవి, వరప్రసాద్, గౌరవ అధ్యక్షుడు జీ నాగయ్య, బీ ఆంజనేయులు, కే సుభాకరరావు సాహూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

చలివేంద్రం ఏర్పాటు



కై కలూరు: జాన్‌పేట యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాన్‌పేట నేషనల్ హైవే సమీపంలో చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ అడవి కృష్ణ, సీహెచ్‌సీ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడు దూలం వీర ఫణి శ్యామ్‌కుమార్ హాజరయ్యారు. యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాయినుతల సుధీర్ మాట్లాడుతూ వేసవి ముగిసే వరకు రోజూ ప్రజలు, ప్రయాణికులకు మజ్జిగ, తాగునీరు సరఫరా చేస్తామన్నారు. మొదటి రోజు గ్రామ పెద్ద కుమ్మరికుంట మదన్ సాయంతో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బావిశెట్టి నాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు పంజా రామారావు, అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం ప్రెసిడెంట్ వంగలపూడి విజయ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో భారీగా చేరికలు



వైఎస్సార్ సీపీలో ముస్లిం మైనార్టీ నాయకులతో కొడాలి నాని

గుడివాడ టౌన్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని నాయకత్వాన్ని బలపరుస్తూ పట్టణంలోని పలువురు నాయకులు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక గుడ్‌మెన్ పేటకు చెందిన టీడీపీ నాయకుడు తంగిరాల మోహన్‌దాస్, ఆయన సతీమణి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వాణి వారి అనుచరులతో పార్టీలో చేరారు. కొడాలి నాని మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మోహన్‌దాస్, వైఎస్సార్ సీపీలో చేరడంతో గుడ్‌మెన్ పేటలో 90 శాతం వైఎస్సార్ సీపీ అభిమానులుగా మారారన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరిన తంగిరాల వాణి, మోహన్‌దాస్‌తో కొడాలి నాని

ముస్లిం నాయకులు చేరిక

కొడాలి నాని సమక్షంలో సంచారజాతుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ సయ్యద్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మైనార్టీ నాయకులు వైఎస్సార్ సీపీ కండువా కప్పుకున్నారు. నాయకులు ఎస్‌కే నఫీజ్, షేక్ బాజీ షరీఫ్, సుభాని, సలీమ్, మన్సూర్, జాఫర్, ఇర్ఫాన్, ఆరీఫ్, రఫి, భాషా తదితరులు పార్టీలో చేరారు. కొడాలి నాని మాట్లాడుతూ ఇటీవల వైఎస్సార్ సీపీని వదిలి టీడీపీలో చేరిన షేక్ బాజీ షరీఫ్ అతి త్వరలోనే వాస్తవాలు గ్రహించి, తిరిగి పార్టీలో చేరడం అభినందనీయమన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

కైకలూరు: నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగి ఫారం–12 దరఖాస్తు చేసుకున్న ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి గడువు పెంచారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.భాస్కరరావు సోమవారం తెలిపారు. కైకలూరు పాత తహసీల్దారు కార్యాలయంలో ఈ నెల 4, 5 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఆయా తేదీల్లో ఓటు హక్కు వినియోగించుకోని వారు మంగళ, బుధవారం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కొల్లేరు ప్రజలకు అండగా వైఎస్సార్ సీపీ



కై కలూరు: కొల్లేరు ప్రజలకు కొండంత అండగా వైఎస్సార్ సీపీ నిలుస్తుందని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన కైకలూరు మండలం కొల్లేరులంక గ్రామాలైన లక్ష్మీపురం, కోటలంక, పెంచికలమర్రు, వడ్లకూటితిప్పలో సోమవారం పర్యటించారు. ఎమ్మెల్యేగా దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను అఖండ మెజారిటీతో విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ముంగర నరసింహారావు, జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, సర్పంచ్ జయమంగళ కాసులు, నాయకులు సయ్యపురాజు గుర్రాజు, దాసరి అబ్రహం లింకన్, ఘంటసాల జగన్నాథం, సైదు కామేష్, ముంగర గోపాలకృష్ణ, సైదు వెంకటేశ్వరరావు, ఉడిముడి పెద్దిరాజు, సైదు దుర్గారావు, తిరుమలశెట్టి ఏసుదాసు, ఉండ్రమట్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డీఎన్నార్‌కు పరామర్శ



కైకలూరులో ఇంటి వద్ద ఎమ్మెల్యే డీఎన్నార్‌ను పరామర్శిస్తున్న నాయకులు

కైకలూరు: ఇటీవల అస్వస్థతకు గురై విజయవాడలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)ను పలువురు నాయకులు సోమవారం పరామర్శించారు. నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. గ్రామాల్లో ప్రచారాన్ని మరింతగా ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.

సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన కైలే అనిల్‌కుమార్



మచిలీపట్నంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

సీఎం జగన్‌కు ప్రజలందరూ మద్దతుగా నిలవాలి

ఎమ్మెల్యే కొడాలి నాని



ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్: రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. కొడాలి నాని ఎన్నికల ప్రచారం సోమవారంతో 40వ రోజుకు చేరుకుంది. మండలంలోని కల్వపూడి అగ్రహారం, పర్నాస, గుంటాకోడూరు, లింగవరం గ్రామాల్లో ప్రచారం సాగింది. అభిమానులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు కొడాలి నానికి గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న కొడాలి నానికి ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు. అనంతరం కొడాలి నాని మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గుడివాడ ఎమ్మెల్యేగా తనను, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, ఏఎంసీ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్, ఎంపీపీ గద్దే పుష్పరాణి, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, సచివాలయ మండల కన్వీనర్ కారే జోసఫ్, సర్పంచ్‌లు కాటూరి వెంకటేశ్వరమ్మ, గొర్ల రాజేష్, పోటూరి వెంకటేశ్వరమ్మ, నాయకులు సూరపనేని కల్యాణ్, గిరిబాబాయ్, చిన్ని సత్యదుర్గాప్రసాద్, ఏలేటి ఆంజనేయులు, పోటూరి శ్రీమన్నారాయణ, గంటా సురేష్, మేకల సత్యనారాయణ, మొండ్రు వెంకటేశ్వరరావు, బండి మహేష్, డొక్కు రాంబాబు, లోయ రాజేష్, తోట రాజేష్, నీరుడు ప్రసాద్, కర్రే నాని, చిన్ని, నియోజకవర్గంలోని కార్యకర్తలు, అభిమానులు, సచివాలయాల గృహ సారథులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజన్ ఉన్న నేత సీఎం వైఎస్ జగన్



వీరంకిలాకులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన ముళ్లపూడి నాగార్జున

ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పమిడిముక్కల: విజన్ ఉన్న నేత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. పేదలు సమాజంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేశారన్నారు. మండలంలోని పమిడిముక్కల, కృష్ణాపురం, పెనుమత్స, మేడూరు గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు అనిల్ కుమార్‌కు బ్రహ్మరథం పట్టారు. బైక్ ర్యాలీలతో ఘన స్వాగతం పలికారు. వీరంకిలాకు, కృష్ణాపురంలో జరిగిన సభల్లో ఎమ్మెల్యే మాట్లడుతూ ప్రతి గ్రామంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లు తెలిపారు. రూ.40 లక్షలతో సీసీ రోడ్లు వేసినట్లు పేర్కొన్నారు. మంటాడ–వీరంకిలాకు, వీరంకిలాకు–కృష్ణాపురం ఆర్‌అండ్‌బీ రోడ్లను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం తిరిగి కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును, ఎమ్మెల్యే అభ్యర్థి ఆయన తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ కాసాని వేద సుప్రజ, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎస్ఆర్‌ఐ కూచిబొట్ల కిరణ్, మండల సచివాలయాల కన్వీనర్ పరసా జగన్, ఎంపీటీసీ సభ్యు లు వంశీ, శృతి, మర్రి దుర్గారావు, వెలివెల నాగరాజు, సర్పంచ్ బలుసలమ్మ, స్వర్ణలత, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, గౌడ,రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్లు వెంకటేశ్వరరావు, రాంబాబు, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

అనిల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా కాలనీకి చెందిన టీడీపీ నాయకుడు ముళ్లపూడి నాగార్జున ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఎంపీటీసీ సభ్యుడు వంశీ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

గుడివాడ టౌన్: గుడివాడ నియోజకవర్గంలో ఆర్యవైశ్యులు ప్రతి ఎన్నికల్లోనూ తనను ఆశీర్వదించారని, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మందిరంలో నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘీయుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కొడాలి నాని మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాటలో తాను, తన ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామ స్వరాజ్యం రావాలన్న మహాత్ముని ఆశయాలను నెరవేర్చిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఆర్యవైశ్యులు సౌమ్యులని, ప్రతి ఒక్కరితోనూ కలుపుకోలుగా ఉంటూ జీవనం సాగిస్తారన్నారు. నాలుగు సార్లు తాను ఎమ్మెల్యేగా పోటీ చేసినపుడు ఆర్యవైశ్యులు తనకు మద్దతుగా నిలిచారన్నారు. ఐదో సారి కూడా తనను ఆశీర్వదించాలని కొడాలి నాని కోరారు. అనంతరం 35 మంది ఆర్యవైశ్య ప్రముఖులు వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే కొడాలి నాని వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, జిల్లా అధికార ప్రతినిధి నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గారపు తిరుపతయ్య, సాయి సుబ్రహ్మణ్యం, చిన్నా, మోహన్‌రావు, జిల్లా రఘుబాబు, మోహన్‌బాబు, మహిళా విభాగం నాయకులు శివజ్యోతి, సునీత, జిల్లా సుధారాణి, రజినీకుమారి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి



ఉండ్రపూడి(పామర్రు): మండలంలోని ఉండ్రపూడి గ్రామ మాజీ సర్పంచ్, పామర్రు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, శ్రీవీరాంజనేయస్వామి దేవాలయం నిర్మాణ వ్యవస్థాపక కర్త మండపాక బసవయ్య(88) గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆదివారం అర్ధరాత్రి మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ నేతగా గతంలో జిల్లాలో గుర్తింపు పొందారు. మృతుడికి ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు.

వైఎస్సార్ సీపీలో భారీగా చేరికలు



వైఎస్సార్ సీపీలో చేరిన ముస్లిం మైనార్టీ నాయకులతో కొడాలి నాని



వైఎస్సార్ సీపీలో చేరిన తంగిరాల వాణి, మోహన్‌దాస్‌తో కొడాలి నాని

గుడివాడ టౌన్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని నాయకత్వాన్ని బలపరుస్తూ పట్టణంలోని పలువురు నాయకులు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక గుడ్‌మెన్ పేటకు చెందిన టీడీపీ నాయకుడు తంగిరాల మోహన్‌దాస్, ఆయన సతీమణి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వాణి వారి అనుచరులతో పార్టీలో చేరారు. కొడాలి నాని మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మోహన్‌దాస్, వైఎస్సార్ సీపీలో చేరడంతో గుడ్‌మెన్ పేటలో 90 శాతం వైఎస్సార్ సీపీ అభిమానులుగా మారారన్నారు.

ముస్లిం నాయకులు చేరిక

కొడాలి నాని సమక్షంలో సంచారజాతుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ సయ్యద్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మైనార్టీ నాయకులు వైఎస్సార్ సీపీ కండువా కప్పుకున్నారు. నాయకులు ఎస్‌కే నఫీజ్, షేక్ బాజీ షరీఫ్, సుభాని, సలీమ్, మన్సూర్, జాఫర్, ఇర్ఫాన్, ఆరీఫ్, రఫి, భాషా తదితరులు పార్టీలో చేరారు. కొడాలి నాని మాట్లాడుతూ ఇటీవల వైఎస్సార్ సీపీని వదిలి టీడీపీలో చేరిన షేక్ బాజీ షరీఫ్ అతి త్వరలోనే వాస్తవాలు గ్రహించి, తిరిగి పార్టీలో చేరడం అభినందనీయమన్నారు.

పెద్ద సంఖ్యలో యువత..

గుడివాడ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువత వైఎస్సార్ సీపీలో పెద్ద సంఖ్యలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే కొడాలి నాని సోదరుడు కొడాలి నాగేశ్వరరావు(చిన్ని), పార్టీ నాయకుడు దుక్కిపాటి శశిభూషన్ పేర్కొన్నారు. స్థానిక ఆఫీసర్స్ క్లబ్‌లో సోమవారం జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో యూత్ ఫర్ చేంజ్ వ్యవస్థాపకుడు, ఆప్ పార్టీ నాయకుడు చోరగుడి నితీష్ చంద్ర, అతని అనుచరులతో వైఎస్సార్ సీపీ లో చేరారు. నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యూత్ ఫర్ చేంజ్ సభ్యులు ఉదయ్ కిరణ్, రాజేష్, నాని, మణిదీప్, నిఖిల్‌చంద్ర, సన్ని, శ్యామ్, శివ, నూర్, సురేష్, ప్రేమ్, మహేష్, అభినయ్, శంకర్ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరిన యువతతో నాయకులు

పేదల ఆర్థిక అభ్యున్నతే జగనన్న ధ్యేయం

కనుమూరు(పామర్రు): పేదల ఆర్థిక అభ్యున్నతే ధ్యేయంగా జగనన్న పరిపాలన చేశారని మళీ, సీఎంగా జగనన్నే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సోదరి అనిత అన్నారు. మండలంలోని కనుమూరు గ్రామంలో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖర్‌రావు, పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.

వైఎస్ జగన్ మళ్లీ సీఎంగా రావాలి

పామర్రు: సంక్షేమ పథకాలు పేదలకు పూర్తిస్థాయిలో అందాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సోదరుడు కై లే జగదీష్ సతీమణి అమృత అన్నారు. గ్రామంలోని గాంధీనగరం, మూలమలుపులు తదితర ప్రాంతాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర రావు, పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కై లే అనిల్‌కుమార్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సంక్షేమ పాలన కోసం వైఎస్సార్ సీపీని గెలిపిద్దాం



గరికపర్రులో ప్రచారం చేస్తున్న కైలే జ్ఞానమణి

తోట్లవల్లూరు: సంక్షేమ పాలన కోసం వైఎస్సార్ సీపీని గెలిపిద్దామని ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కై లే జ్ఞానమణి అన్నారు. మండలంలోని గరికపర్రులో పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌కుమార్, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఐలూరులో..

ఐలూరులో పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సతీమణి కైలే హేమలీనా సోమవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

100 మద్యం బాటిళ్ల స్వాధీనం

జుఝువరం(పామర్రు): మండలంలోని జుఝువరంలో ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ కె రామ్మోహన్‌రావు, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఐఎంఎల్ డీఈపీఓ గుడివాడకు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ మధుబాబులు ముందస్తు సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన మురాల నాంచారయ్యను అరెస్టు చేసి అతని వద్ద ఉన్న 100 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేశారు. వీటిని సరఫరా చేసిన జుఝువరం ప్రభుత్వ మద్యం దుకాణం సేల్స్‌మన్ నాగేశ్వరరావుపై కూడా కేసు నమోదు చేశారు.

వాస్తవాలకు దూరంగా.. విద్వేష రాతలా..?

కోసూరు(మొవ్వ): వాస్తవాలకు దూరంగా.. విద్వేషాలను సృష్టించే విధంగా ఈనాడులో కథనాలు రాయటాన్ని మొవ్వ మండలం కోసూరు గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం ఖండించారు. పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ప్రచారంలో భాగంగా మొవ్వ మండలం కోసూరుకు ఆదివారం రాత్రి విచ్చేశారు. అదే సమయంలో టీడీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. గ్రామానికి వస్తున్న అనిల్‌కుమార్ ప్రచార రథానికి టీడీపీ అనుచరులు అడ్డుపడ్డారు. ప్రచార రథం పై ఉన్న జెండాలను లాగి గొడవను సృష్టించారు. దీంతో సీఆర్‌పీఎఫ్ పోలీసులు టీడీపీ నాయకులను అక్కడి నుంచి పంపించి వేయటంతో గొడవ సద్దుమణిగింది. ఇది జరిగిన వాస్తవమని, దీనికి విరుద్ధంగా 'తెదేపా కార్యకర్తల పై రెచ్చిపోయిన వైకాపా మూకలు' అంటూ వాస్తవానికి ఏ విధమైన సంబంధం లేకుండా ఈనాడులో ప్రచరించడంపై కోసూరు వైఎస్సార్ సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిల్ కుమార్ సూచనల మేరకు తాము సామరస్యంగా వ్యవహరించామని వెల్లడించారు.

టీడీపీ నాయకులు ఇటు వంటి కవ్వింపు చర్యలు పాల్పడటం.. తమ అనుకూల పత్రికల్లో ఇష్టాను సారంగా రాయటాన్ని నాయకుల తీవ్రంగా ఖండించారు.